



మంగళవారం 16 సెప్టెంబర్ 2025 పేజీలు : 10


# పసరు వైద్యం వద్దు..
# పట్టా వైద్యమే ముద్దు

**నాటు వైద్యం పేరిట ప్రజలను మోసం చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవు**

**మోకాలి నొప్పికి నడుము చికిత్స చేసిన బాబా అరెస్టు, రిమాండ్**

**నాటు వైద్యం చేసే బాబాలను,మంత్ర గాళ్లను ప్రజలు విశ్వసించ వద్దు**

**చదువుకొని వైద్య డిగ్రీ సాధించిన వారిని మాత్రమే విశ్వసించాలని సూచన**

**బోథ్ నందు నాటు వైద్యం చేసి బాధితురాలికి నయం కాకపోగా వికటించేలా చేసిన బాబా అరెస్ట్**

**బోథ్ పోలీస్ స్టేషన్ నందు 5 గురి పై కేసు నమోదు, బాబా అరెస్ట్**

**ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి**




**బోథ్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** నాటు వైద్యం పేరుతో ప్రజలను మోసం చేసేవారిని పోలీసు యంత్రాంగం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన మిల్కూరి జ్యోతి అనే మహిళకు మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న సందర్భంలో, ఇతరులు చెప్పిన మాటలు విని బోత్ మండలం గోల్లాపూర్ లోని చందర్ సింగ్ స్వామి ని సంప్రదించగా, నాటు వైద్యం చేసి బాధితురాలికి నయం చేస్తానని నమ్మబలికి, బాధితురాలికి మోకాలి నొప్పులు నయం చేయకపోగా నాటు వైద్యం పేరుతో, బాధితురాలిని ఇద్దరు మనుషుల సహాయంతో పట్టుకొని నడుము భాగంలో కాలితో తన్ని నడుము ను గాయపరిచి, నడుము భాగంలో ఉండేటువంటి ఎల్2,4,5 గాయాలు చేయగా, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బోత్ పోలీస్ స్టేషన్ నందు 5 గురి పై కేసు నమోదు చేసి బాబా చందర్ సింగ్ స్వామి ని అరెస్టు చేయడం జరిగిందని, రిమాండ్ కు తరలించడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీ తెలిపారు. అదేవిధంగా ఈ ఘటనకు సహకరించిన పెందూరి మనోహర్, సోయం సతీష్ కుమార్ లపై, మరో ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఘటన నందు బాధితురాని వద్ద నుండి 20,000 ఆన్లైన్ ద్వారా మరియు - మిగతా3లో

# పోలీసులకే సవాల్ విసురుతున్న విడిసిలు

**గ్రామాల్లో యదేచ్చగా బెల్ట్ షా పులు.. బహిరంగంగా వేలం పాటలు**

**గ్రామాభివృద్ధి పేరిట రూ లక్ష లు వసూళ్లు**

**పొన్న ఎక్స్ రోడ్డు వద్ద షాపు రూ 10.36 లక్షలు**

**మారుమూల సిరిచెల్మ రూ 10 లక్షలు**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో గ్రామాభి వృద్ధి కమిటీలు హద్దులు దా టు తున్నాయి. గ్రామాల్లో ఆధి పత్యం చెలాయిస్తునే ఉన్నా యి. తాము చెప్పిందే వేదం అంటున్నాయి. వినకపోతే ఆటలు సాగ నివ్వమంటు న్నాయి. సమాంతర ప్రభుత్వా న్ని నడుపుతున్నాయి. గ్రామ పంచాయతీ పరిధిలో - మిగతా4లో



## ద్వీపాన్ని తలపిస్తున్న దన్నూరు


**బోథ్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామం ద్వీపపు పరిస్థితులను తలపిస్తున్నది. భారీ వర్షం కురిసిందా ఇక అంతే సంగతులు. ఇరువైపుల వాగులతో గ్రామం మధ్యలో ఉండి నీటి కష్టాలను ఎదుర్కొంటున్నది. భారీ కుండపోతలాంటి వర్షాలు కురిస్తే చాలు బాధలు వర్ణనాతీతం. ఇండ్లలోకి వచ్చి చేరే నీరు ఒకవైపు విషపురుగుల బెడద మరోవైపు ఏదైనా అనారోగ్య పరిస్థితులు తలెత్తినప్పుడు బయటకు వెళ్లలేని పరిస్థితులు. అటువంటి సమయంలో బాధలను వర్ణించలేని స్థితి. ఒకానొక సమయంలో ఇరువైపులా నీటి ప్రవాహాలు ఒకటిగా చేరినప్పుడు ముంపుకు గురయ్యే ప్రమాదంలో గ్రామం. దీనికి తోడు లో లెవెల్ వంతెన వర్షం కురిస్తే చాలు వంతెన పైనుండి ప్రవాహం పారుతూ ప్రజలు బయటకెళ్ళలేని పరిస్థితులు, బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా బతకీడుస్తున్న జనం, దశాబ్దాలుగా గడుస్తున్న గ్రామస్తుల గోసను పట్టించుకున్న నాథుడు నేటికీ కరువు, ప్రభుత్వాలు పాలకులు మారుతున్న, పరిస్థితులలో నేటికీ మార్పు ఎక్కడ కనిపించని సందర్భం, వినతులు చేస్తున్న వినిపించుకొని పాలకులు, నిజంగా దివిసీమ లాంటి పరిస్థితిలను ధన్నూర్ గ్రామం అనుభవిస్తున్నది. ఇరువైపుల ప్రవాహాలు ప్రవహిస్తున్న చుట్టూ నీరు చేరి భయపెడుతున్న ఎటువంటి ప్రమాదం జరగకుండా నేటికీ మనగడక సాగిస్తున్న గ్రామం అది నిజంగా అదృష్టమనే చెప్పాలి. అనుకోని సంఘటనలు జరిగితే అంతులేని విషాదంగా మారే అవకాశం లేకపోలేదు. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఆ గ్రామం బిక్కుబిక్కుమంటూ గుండెలపై చేతులు పెట్టుకొని రాత్రులను గడుపుతున్న మాట వాస్తవం. ఇటువంటి ద్వీపపు పరిస్థితులను తలపిస్తున్న దీనికి పరిష్కారాన్ని నేటికీ పాలకులు చూపెట్టకపోవడం విడ్డూరం, గ్రామ ప్రజల వినతులను పట్టించుకోకపోవడం పాలకుల పనితీరుకు నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇకనైనా ప్రభుత్వాలు మేలుకొని, పూర్తిస్థాయిలో అటువంటి పరిస్థితులకు ముగింపు పలకాలని గ్రామస్తులు పదే పదే వేడుకుంటున్నారు.



## ప్రజల సమస్యలు పరిష్కారం కోసమే ప్రజావాణి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ప్రజావాణి లో 105 దరఖాస్తు లు**



**ఆదిలాబాద్ బ్యూరో,సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** ప్రజలు ఎదుర్కొంటున్న స మ స్యలు పరిష్కారం కోసమే ప్రజా వాణికార్యక్రమం నిర్వహించడం - మిగతా3లో

# వికలాంగుల పింఛన్ రూపాయలు ఆరువేల కు పెంచాలి






**వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో**

**ఎంపీడీవో ఎమ్మార్వోల కు వినతి పత్రం**

**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి 15 సెప్టెంబర్** బజార్హత్నూర్ మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ కమిటీ ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ పిలుపు మేరకు. వికలాంగుల పింఛన్ రూపాయలు. ఆరువేయులకు పెంచాలని. ఎంపీడీవో ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ రూపాయలు 4000 నుండి 6వేల కు పెంచుతామని అలాగే వృత్తులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు 200 నుండి 4000 పెంచుతామని హామీ ఇచ్చారు ఎన్నికల మేనిఫెస్టోలో కూడా వాగ్దానం చేశారు కానీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 22 నెలలు గడిచిన ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదు. పెన్షన్ దారులకు మోసం చేసిన ప్రభుత్వం. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ వికలాంగుల వృద్ధుల వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారులకు ఏమాత్రం సరిపోవడం లేదు దీనివల్ల వాళ్ళు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగాయి ప్రస్తుత పెన్షన్ వల్ల నెల రోజులపాటు పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యంగా జీవించే పరిస్థితి కూడా లేదు అంగవైకల్యం. నిస్సహాయ స్థితి నిర్ధారణ వల్ల ఇప్పటికీ ఎన్నో అవమానాలు అవహేళనలు ఎదుర్కొంటున్న వికలాంగులు. వృద్ధులు. వితంతువులతో. పాటు ఇతర పెన్షన్ దారుల యొక్క దిన పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని కోరుతున్నాం. కనీసం సరైన తిండి తినడానికి కూడా సరిపోని పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వానికి కనీసం మానవత్వం లేదని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ప్రకారం చేయుట పెన్షన్లు పెంచాలని. మందకృష్ణ మాదిగ నేతృత్వంలో చేయూత పెన్షన్ దారుల బృందం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కుమార్ కలిసి. వినతి పత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇస్తూ పెన్షన్లను పెంచేలా చూడాలని వారిని కోరడం జరిగింది అయినా ప్రభుత్వం నుండి ఇప్పటికి ఎలాంటి స్పందన లేదు పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు రూపాయలు ఆరువేలు వృద్ధులు. వితంతులతో పాటు ఇతర పెన్షన్ దారులకు రూపాయలు నాలుగు వేలు పూర్తిస్థాయి వైకల్యం కలిగినవారికి రూపాయలు 15,000 పెన్షన్ ఇస్తున్నారు కానీ తెలంగాణలో పెన్షన్ పెరగకపోవడం వల్ల పెన్షన్ దారుల మాత్రం అన్యాయానికి గురవుతున్నారు . కనుక ఇకనైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వికలాంగుల పెన్షన్ రూపాయలు 6000 అలాగే వృద్ధులు. వితంతువులు. ఒంటరి మహిళ. నేత. గీత. బీడీ కార్మికులతో పాటు ఇతర చేయుత పెన్షన్ దారుల పెన్షన్ రూపాయలు 4000 పెంచాలని మరియు పూర్తి కండరాల క్షీణత కలిగిన వారికి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వలే నెలకు రూపాయలు 15000 పింఛన్ ఇవ్వాలని అలాగే నూతన పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ మంజూరు చేయాలని తమరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గోధుమల అనిల్ అనిల్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు. ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గోట్ ముక్ మధుకర్. నాయకులు స్వామి. సీతారాం. సునీత. శ్రీనివాస్. రాబోరి మాను. తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ ఎంజెపి బాలుర పాఠశాలలోఅకస్మిక తనిఖీ

**పిల్లల సమస్యలపై 2 గంటల పాటు ఆరా**

**కలిసి బ్రేక్ ఫాస్ట్ చేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్**



ఖానాపూర్ సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి ) గత రెండు రోజులుగా ఖానాపూర్ పరిసర ప్రాంతాల్లో పర్యటనలు చేస్తు క్యాంపు కార్యాలయంలో బస చేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సోమవారం

ఉదయం ఏడు గంటకె ఖానాపూర్ పట్టణంలోని ఎంజిపి శాంతినగర్ లో గల బాలుర పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేశారు విద్యార్థులతో ముచ్చటించి వారి వ్యక్తిగత కుటుంబ సమస్యలతో పాటు పాఠశాలలో గల సమస్యలపై ఆరా తీశారు సుమారు రెండు గంటల పాటు పాఠశాలలోని ప్రతి గదిని ప్లే గ్రౌండ్ తోపాటు వంటశాల ఉపాధ్యాయుల స్టాఫ్ రూమ్ డైనింగ్ హాల్ ఒక్కొక్కటిగా క్షుణ్ణంగా పరిశీలించి పరిస్థితులను సమీక్షించారు అనంతరం ప్రతిరోజు 9 గంటలకు పాఠశాలజరిగే అసెంబ్లీలో పాల్గొన్నారు తదుపరి డైనింగ్ హాల్ లో వంటలు పరిశీలించి విద్యార్థులతొ కలిసి బ్రేక్ ఫాస్ట్ చేశారు. మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్ లేనందున సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత కాంట్రాక్ట్ కు బిల్లు రానందున గ్యాస్ సప్లై లేక మెను మారిందని తెలియడంతో సదరు ఏజెన్సీ వ్యక్తుల పై ఆగ్రహం





వ్యక్తం బిల్లులు వచ్చినపుడు తీసుకోవాలితప్ప విద్యార్థులకు నష్టం చేయరాదని హెచ్చరించారు విద్యార్థులు చదివిన పాఠాలను ఆరాధిసి సబ్జెక్టు పుస్తకాన్నిపట్టి ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను రాబట్టారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందంతో పరిశీలించిన సమస్యలన్నీ చర్చించి విద్యార్థులకు మేను ప్రకారం ఆహారంతో పాటు క్రమశిక్షణతో విద్యను అందించి ఆరోగ్యపరంగా ప్రాథమిక చికిత్సలు జరిపించి ఎలాంటి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా మెలగాలని ఆదేశించారు రెండు గంటల పాటు ఎమ్మెల్యే పాఠశాలలో తిరిగినంత సేపు భయ ఆందోళనతో మెలిగిన ఉపాధ్యాయ బృందం సిబ్బంది ఎమ్మెల్యే వెళ్ళగానే ఊపిరి పీల్చుకున్నారు

## భవన నిర్మాణ కార్మిక బోర్డు ద్వారా పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలి



**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి 15 సెప్టెంబర్** భవన నిర్మాణ కార్మిక సంఘం బజార్హత్నూర్ మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ జిల్లా అధ్యక్షులు కీర్తి రమణ. ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు అధ్యక్షులు పి నాగొరావ్. కార్యదర్శి టి. మహేందర్ కలెక్టర్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది నిర్మాణ సంక్షేమ బోర్డు షెల్టరు నిర్మాణము ఆగిపోయి ఉన్నది త్వరితగతంగా పూర్తి చేయాలి మరియు ఉట్నూరు ఇచ్చోడా అడ్డాల వద్ద షెల్టరు నిర్మాణం చేయాలి. మరియు పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్. చనిపోయిన వారు. ప్రసూతి. పెళ్లి కానుక వంటి బెనిఫిట్స్ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ ఫలాలు త్వరగా పూర్తి చేయాలి అని లేబర్ కమిషనర్ కి విన్నవించడం జరిగింది లేబర్ కార్మిక శాఖ కార్యాలయంలో గత మూడు నెలలుగా క్లైమ్స్ పెండింగ్లో ఉన్నవి వాటిని త్వరగా పూర్తిచేయాలి అకాల వర్షం కారణంగా కార్మికులు పని లేక డబ్బులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు కనుక కార్మిక శాఖ అధికారులను మరియు కలెక్టర్ దృష్టి కార్మికుల పట్ల దృష్టి వహించవలసిందిగా అధికారులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి మండల నాయకులు జిల్లా నాయకులు. ఆయా మండల కార్మికులు పాల్గొన్నారు.

## మండల రైతులు వ్యవసాయ అధికారికి వినతిపత్రం

**కష్టపడి పండించిన పంట అడవి పందుల పాలు**

**పంట సాగు పెట్టుబడి తెచ్చిన అప్పులు తీర్చలేక రైతన్నల ఆత్మహత్యలు**



**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి 15 సెప్టెంబర్ :** బజార్హత్నూర్ మండల కేంద్రంలో ప్రజావాణిలో భాగంగా బజార్హత్నూర్ మండల వ్యవసాయ అధికారి కి మరియు ఎంపీడీవో, ఎమ్మార్వో లకు వినతి పత్రం ఇచ్చిన రైతులు. అరుగాలం కష్టపడి పండించిన పంటలను పంట పైన అడవి పందుల దాడి తో రైతులు తీవ్రం గా పంట నష్ట పోయారు తన పంట సాగు కు పెట్టిన పెట్టుబడి వెళ్ళాక తెచ్చిన అప్పులు తి ర్చలేక రైత్తన్నలు ఆత్మ హత్య లకు పాలపడే పరిస్థితి తులు ఉన్నందున ప్రభుత్వం, అటవీ శాఖ అధికారులుమరియు ప్రభుత్వం. పంట నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని స్థానిక తహసీల్దార్ మరియు మండల వ్యవసాయ అధికారికి రైతు లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో రైతులు జడే రమేష్, తాంద్ర ప్రసాద్,జడే సురేష్, ప్రభాకర్ చంద్ర శేఖర్. మండలరైతులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్ నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.








**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 15 ,( ప్రజాజ్యోతి ).** స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి హైదరాబాదు నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, నకిలీ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో చివరగా 2002 లో ఎస్ఐఆర్ చేయడం జరిగిందని తెలిపారు. ఎస్ఐఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రెయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బిఎల్ఓ, పర్యవేక్షకులు తగినంత మంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, ఎస్ఐఆర్ నిర్వహణపై మాస్టర్ ట్రెయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి అవగాహన కలిగేలా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ నిర్వహణకు ముందుగానే ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్ఐఆర్ వివరాలను 2025 ఎస్ఎస్ఆర్ డేటా తో సరిపోల్చాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఏక కాలంలో వాహనాల తనిఖీలు



ప్రధాన రహదారులు, చెక్‌పోస్టులే ధ్యేయంగా

అక్రమ రవాణా, మాదకద్రవ్యాలపై ప్రత్యేక దృష్టి

జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల

**నిర్మల్, సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి** : నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నాకాబంది నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన చౌరస్తాలు, రహదారులు, చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించి నంబరు ప్లేటు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా వాహన పత్రాలు, లైసెన్స్, రిజిస్ట్రేషన్ మరియు ఇన్సూరెన్స్ లేని వాహనాలను గుర్తించి జరిమానా విధించారు.మరియు హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ వాహన చోదకులకు స్పాట్ చలనాలు వేయడం జరిగింది.నిన్న రాత్రి నిర్వహించిన నాకబంది కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 213 స్పాట్ చలనా కేసులు నమోదు కాగా, 34200 రూపాయల జరిమానా విధించడం జరిగింది.ఇంకా 283 వాహనాలకు 63720 రూపాయల జరిమానా విధించడమైనది. అంతే కాకుండా దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న 200 వాహనాలకు 56486 రూపాయల పెండింగ్ చాలానాల అమౌంట్ వసూలు చేయడం జరిగింది. మరియు 36 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహన చోదకులకు తెలియజేస్తూ ఎవరైన ఇన్సూరెన్స్ లేకుండా డ్రైవింగ్ చేసి రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే వారి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సహాయం అందదు అని తెలియ జేశారు. ఈ అంశాలనుఅన్నింటిని గుర్తు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని సూచించారు. అంతేకాకుండా, జిల్లా వ్యాప్తంగా పోలీసులు అనుమానాస్పద వాహనాలతో పాటు వ్యక్తులను కూడా పూర్తిగా తనిఖీ చేశారు.ముఖ్యంగా అక్రమ రవాణా, మాదకద్రవ్యాలు, గంజాయి, నిషేధిత మద్యం,ఇతర నిషేధిత వస్తువులను గుర్తించి అడ్డుకోవడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ తనిఖీల ద్వారా చట్టవిరుద్ధమైన వస్తువుల రవాణాను సమూలంగా అరికట్టడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ నాకాబందిలో ఇన్స్పెక్టర్లు, అన్ని స్టేషన్ల ఎస్ హెచ్ ఓ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టిక పోషకాహారం

## పిల్లల ఎదుగుదల పై

అంగన్వాడి ఉపాధ్యాయులకు శిక్షణ సిడిపిఓ శ్రీలత వెల్లడి



**ఖానాపూర్ సెప్టెంబర్ 15( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ సమగ్ర శిశు సంక్షేమ సంస్థ ఐసిడిఎస్ పరిధిలోని ఖానాపూర్ పెంబి మామడా మూడు మండలాలకు సంబంధించిన అంగన్వాడి ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ శ్రీలత అన్నారు ఈ శిక్షణ తరగతులు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రారంభిస్తూ టీచర్స్ కి పోషణ్ బి పడాయి బి కార్యక్రమం పై అంగన్వాడి ఉపాధ్యాయులకు విద్యార్థుల పౌష్టికాహారం పిల్లల పెరుగుదల ఎదుగుదలకు సంబంధించిన ఉచిత పాఠశాల విద్య పై శిక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు అంగన్వాడి ఉపాధ్యాయులు అంతా ఈ కార్యక్రమంలో పాల్గొని శిక్షణలో పురోగతిని పొంది అంగన్వాడి బాల బాలికలకు మేలు చేకూర్చే విధంగా మెలగాలని సీడీపీఓ శ్రీలత అన్నారు ఈ కార్యక్రమంలో శ్యామల రజని సూపర్వైజర్లతో పాటు అంగనవాడి టీచర్లు పాల్గొన్నారు

## పెంబిలో భవిత సెంటర్కు,

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ,

ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి)** పెంబి మండల కేంద్రంలోని ఎంపీపీస్ పాఠశాలలో భవిత సెంటర్ నిర్మాణానికి భూమి పూజ చేశారు పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి రోజు పాఠశాలకు హాజరు కావాలన్నారు కేరమేరి మండలం సవర్కేడ్ పాఠశాలను ఆదర్శంగా తిసుకోవాలని ఉపాధ్యాయులకు తెలిపారు. అనంతరం విద్యర్థులకు బేల్ట్స్, టై లు అందచేశారు. అనంతరం బిల్లా టైగెర్స్ క్రికెట్ టీమ్ ఆధ్వర్యంలో (వెడ్మ బోజ్జు )లోగోను కలిగి ఉన్న టీషర్ట్ ఆవిష్కరించారు.

**యంగ్లా పూర్లో ఐరన్ వంతల నిర్మిస్తాం**

గుమ్మన్ ఎంగ్లాపూర్ గ్రామస్తులు ఎమ్మెల్యే ని కలిసీ సమస్య ల పై దరఖాస్తు చేసుకున్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తుల రాకపోకలకు ఐరన్ వంతెన నిర్మాణానికి సంభందించి పనులు త్వరలోనే ప్రారంభించి నిర్మిస్తామని ఇప్పటికే అటవీశాఖ అనుమతులు తదితర పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

# ఖబర్దార్ రాథోడ్ చారులత
# ఆదివాసీల జోలికొస్తే గ్రామాల్లో తిరగనివ్వం

నార్నూరు సెప్టెంబర్ 15(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో రాజ్ గోండు సేవా సమితి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. రాజ్ గోండు సేవ సమితి నార్నూర్ మండల అధ్యక్షులు ఆత్రం పరమేశ్వర్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన తర్వాత బీసీలుగా ఉన్నటువంటి లంబాడీలు కర్ణాటక మహారాష్ట్ర ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చి ఇక్కడ సర్పంచులు ఎంపిటిసిలు జడ్పిటిసిలు ఎమ్మెల్యేలు ఎంపీలు అవుతున్నారు స్థానికంగా ఉన్నటువంటి ఆదివాసులకు అన్యాయం జరుగుతుంది కనుక వలస వచ్చినటువంటి లంబాడి రాథోడ్ చార్లత ఉట్నూరు జడ్పిటిసిగా దొంగ ఓట్ల గెలిచి ఆదివాసులపై విమర్శలు



చేస్తున్నటువంటి రాథోడ్ చార్లతకు హెచ్చరి స్తున్నాం ఇకపై ఆదివాసులకు జోలికి వస్తే మాత్రం గ్రామాల్లో తిరగని తరిమికొడతా మని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 ప్రకారం లంబాడీలు ఎస్టీలు కాదు 1976లో దొడ్డిదారిగా ఎస్టీలుగా చలామనే అవుతున్నారు వాస్తవానికి ఎస్టీలు కాదు గాని స్థానిక ఆదివాసులకు అన్యాయం చేస్తున్నారు విద్యా ఉద్యోగ వైద్య అన్ని రంగాలలో 99% లంబాడీలు దోచుకుంటున్నారు. ఇకపై లంబాడీలకు ఆదివాసులు ఓట్లు వేయ్యారు అట్లాగే ఇతర పార్టీ కూడా లంబాడీలకు సీట్లు ఇవ్వకూడదు ఇకపై ఆదివాసుల జోలికి వస్తే మాత్రం ఖబర్దార్ అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాజ్ గోండు సేవా సమితి నార్నూర్ మండల అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షుడు సేద్మకి బీంరావ్ కనక హన్మంత్ రావ్ ప్రధాన కార్యదర్శి తుడుం డబ్బా మండల కార్యదర్శి మెస్రం మోతిరం అర్కా గోవింద్ ప్రధాన కార్యదర్శి కోట్నాక దేవదాస్ కార్యదర్శి మాడవి ప్రతాప్ మెస్రం జంగు కోహచ్చాడా సూర్య రావ్ తదితరులు పాల్గొన్నారు

# పోలీసులకే సవాల్ విసురుతున్న విడిసిలు

-మొదటిపేజీ తరువాయి

సర్పం చులు గత కొంత కాలం నుంచి లేకపోవడంవల్ల ఈ అభివృద్ధి కమిటీలు మరింత రెచ్చిపోతు న్నాయి. అనధికారికంగా ఏ ర్పాటు చేసుకున్న ఈ కమిటీ లు గ్రామానికి బాసులము మే మే అంటున్నా యి. తాము గీసిన గీత దాటితే ఇక అంతే సంగతి అంటున్నాయి. గతం లో సర్పంచులు ఉన్న కాలంలో సైతం ఈ అభివృద్ధి కమిటీల ఆగడాలు మిన్నంటాయి. వాటి ని సర్పంచులు తట్టు కోలేకపో యారు. సర్పంచులు ఉత్సాహ విగ్రహాలుగా ఉండిపోయారు. ఇక సర్పంచుల కాలం పూర్త యి ఏడాదికి పైగా గడుస్తున్న కొత్త ప్రభుత్వం ఇంకా గ్రామపం చాయతీలకు ఎన్నికలు నిర్వ హించడం లేదు. అయితే ఇక గ్రామానికి తామే బాసుల మం టూ ఆ కమిటీలు విర్ర వీగుతు న్నాయి. ఆ కమిటీలకు అధికా రులు, పోలీసులు వత్తాసు ప లుకుతున్నట్లు ఆరోపణలు వె ల్లు వెత్తుతున్నాయి. ఈ కమి టీల ఆగడాలకు కళ్లెం వేసేం దు కు ఆదిలాబాద్ కు కొత్తగా వ చ్చిన జిల్లా ఎస్పీ మొదట్లో న దుంబిగించారు. వాటి ఆగడా లను కట్టడి చేసేందుకు కంక ణం కట్టుకున్నారు. గ్రామ అభి వృద్ధి కమిటీల పేరుతో వసూ ళ్లు చేయవద్దని వచ్చిన కొత్తలో ఎస్పీ హెచ్చరికలు జారీ చేశా రు. నిబంధనలు అతిక్రమించి న పలువురు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల పై కేసులు కూ డా నమోదు చేశారు. దీంతో అ నేక గ్రామాలలో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎస్పీని అభినం దించారు. అయినప్పటికీ గ్రామ అ భివృద్ధి కమిటీల ఆగడాలు ఆ గడంలేదు. మళ్లీ గ్రామ అభి వృద్ధి కమిటీల ఆగడాలు పుం జు కుంటున్నాయి. ఈ మధ్య కాలంలో పోలీసులు వాటి పట్ల మౌన మైపోయారు. పోలీసుల మౌనం పట్ల పలు అను మానా లు వ్యక్తం అవుతున్నాయి. ఎ స్పీ వచ్చిన మొదట్లో స్థానిక పో లీసులు కూడా ఈ బెల్ట్ షా పు లు మద్యం సిట్టింగ్ లపై ఉక్కు పాదం మోపారు. స్థానిక పోలీ సులు ఆ బెల్ట్ షాపులు, మ ద్యం సిట్టింగ్ లపై నేడు చ ల్ల బడడం వల్ల ఇక గ్రామాభివృద్ధి కమిటీల ఆగడాలు మళ్లీ పె చ్చు మీరుతున్నాయి. పోలీసు ల హెచ్చరికలను ఏమాత్రం ఖా తరు చేయకుండా వారి పని వారు కానిచ్చుకు పోతున్నారు. గ్రామాల్లో మళ్లీ వసూళ్ల దందా కు తెర లేపుతున్నారు. వసూ ళ్లు చేస్తూనే ఉన్నారు. గ్రామా ల్లో బహిరంగ వేలం పాటలు ని ర్వహిస్తునే ఉన్నారు. గ్రామ అ భివృద్ధి కమిటీల పేరుతో లక్ష లాది రూపాయలు వసూలు చేస్తున్నే ఉన్నారు. తాజాగా ఇ టీవలే ఇచ్చోడ మండలంలోని మారుమూల గిరిజన గ్రామం సిరిచెల్మ లో మద్యం బెల్ట్ షా పుకు వేలం పాటలు నిర్వహిం చారు. ఈ వేలం పాటలో వ్యా పారులు



పోటా పోటీగా పాల్గొ న్నారు. చివరికి సిరిచెల్మ గ్రా మానికి చెందిన ఓ వ్యాపారి ఈ అక్రమ బెల్ట్ షాపును ఏకంగా రూ 10 లక్షలకు దక్కించుకు న్నారు. ఇదేవిధంగా సిరికొండ మండలం పొన్న ఎక్స్ రోడ్డు వ ద్ద పోటాపోటీగా జరిగిన వేలం పాటలో రూ 10.36 లక్షలకు ఓ వ్యాపారి దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో అక్రమ బెల్ట్ షాపు యజమాని ఈ మొత్తా న్ని గ్రామాభివృద్ధి కమిటీకి ఆ రు నెలల్లో చెల్లించాలని గ్రామ అభివృద్ధి కమిటీ నిర్ణయించిం ది. లేని యెడల సమయం దా టిందంటే మళ్లీ ఆ షాపును ర ద్దుచేసి తిరిగి వేలం వేస్తామని హెచ్చరించింది. వేలం పాటల్లో పోటాపోటీగా పాల్గొన్న వ్యాపా రులు ఈ అక్రమ బెల్ట్ షాపును దక్కించుకున్న వ్యాపారులు ఆ రు నెలల్లో తాము పాడిన అం త సొమ్ము డబ్బులు ఎక్కడి నుంచి తెచ్చేదబ్బా అని ఆలో చనలో పడ్డాయి. పోటాపోటీగా దక్కించుకున్న ఈ మద్యం వ్యాపారులు గ్రామాల్లో అత్యధిక ధరలకు విక్రయించేందుకు నిర్ణయించుకున్నారు అంతేకాదు కల్తీ మద్యం కూడా ఇందులో విక్రయించేందుకు సిద్ధమయ్యారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ఈ వేలం పాటలో పాల్గొని గ్రామాభివృద్ధి కమిటీలకు లక్షలాది రూపాయ లు చెల్లిస్తున్న ఈ వ్యాపారులు కల్తీ మద్యం పెద్ద మొత్తంలో విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. అంత సొమ్ము అందుతాయా లేదో అనే భయాందోళనలు వా రిలో నెలకొన్నాయి. అప్పు చే సి మొదటగా గ్రామాభివృద్ధి కమిటీలకు మూడు లక్షల రూ పాయల చొప్పున చెల్లించి నట్లు తెలుస్తోంది. మిగతా సొ మ్ము మొత్తం ఆరు నెలల లో పు పూర్తి చేయాలి. ఈ సొమ్మును సకాలంలో చెల్లించేందుకు ఈ అక్రమ బెల్ట్ షాపుల యజమానులు వక్ర మార్గాలను ఎంచుకున్నట్లు తె లుస్తోంది. గ్రామంలో కల్తీ, నకి లీ మద్యం విక్రయించి తాము టెండర్లు దక్కించుకున్న సొ మ్మును తప్పకుండా సకా లం లో చెల్లించాలని పట్టుదల తో వక్రమార్గాలలో వెళ్తున్నట్లు సమాచారం.

## రెండవ ఏఎన్ఎం
## అందరిని రెగ్యులర్ చేయాలి.

**ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంల పెండింగ్ వేతనాలు విడుదల.**



**నిర్మల్ సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి** నిర్మల్ కేంద్రంలో ఈరోజు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మెన.సురేష్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గత డిసెంబర్ 29న ప్రభుత్వం రాత పరీక్ష నిర్వహించడం జరిగింది, ఫలితాలను విడుదల చేయాలి, మరియు ఎన్ సి డి ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలి,సమాన పనికి సమాన వేతనం కల్పించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి. ఉద్యోగ భద్రత హామీ ఇవ్వాలి. ఔట్సోర్సింగ్ ఏఎన్ఎం లకు గత మూడు నెలల పెండింగు వేతనాలు విడుదల చేయాలి, ఔట్సోర్సింగ్ ఏఎన్ఎం పి ఎఫ్ సమస్యను వెంటనే పరిష్కరించాలి,ఏజెన్సీ విధానాన్ని రద్దు చేయాలి,అవుట్సోర్సింగ్ ఏఎన్ఎం ఎంప్లాయ్ ఐడి ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ( సి ఐ టి యు) జిల్లా అధ్యక్షురాలు సుజాత, జిల్లా ప్రధాన కార్యదర్శి సరస్వతి, కోశాధికారి సుజాత, శోభ, రాధ, గౌతమి, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

**అనర్హులని తేలితే ఇల్ల పట్టాలు రద్దు చేస్తాం ఎమ్మెల్యే బొజ్జు పటేల్**



**ఖానాపూర్ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి )** ప్రజా ప్రభుత్వం పేదింటి వారికి సొంత ఇంటి కలను సహకారం చేసే దిశలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సోమవారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు అర్హులు ఇంద్రమ్మ నిర్మాణాల్లో జాప్యం చేసిన అన్ని ఉండి నిరుపేద ఇండ్లను మంజూరు చేయించుకుంటే వాటిని రద్దు చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు నిర్మాణాలు జరిపితే దశలవారిగా డబ్బులు మంజూరు చేస్తారని తెలిపారు సకాలంలో ఇల్లు పూర్తి చేసుకొని నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని గృహప్రవేశాలకు తాము ఆహ్వానిస్తే తప్పకుండా వస్తామని ఎమ్మెల్యే అన్నారు అనంతరం పట్టణంలో శాంతినగర్ తో పాటు పలు ఇండ్లకు భూమి పూజలు చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుజాత ఎంపీడీవో రత్నాకర్ రావు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ గృహ నిర్మాణ శాఖ అధికారి రాజేశ్వర్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మండల పార్టీ మండల అధ్యక్షులు దొరికిన దయాకర్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజుర సత్యం కదార్ల గంగా నరసయ్యమదిరే సత్యనారాయణ శేషాద్రి షౌకత్ పాషా ఇందిరమ్మ లబ్ధిదారులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 6000 పెన్షన్లను మంజూరు చేయాల్సిందే

ఎమ్మార్పీఎస్ రేగుంట సాగర్,బేడా బుడగా జంగం డిమాండ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15,( ప్రజాజ్యోతి ).** నూతన పెన్షన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ రెవిన్యూ కార్యాలయం లో ఎమ్మార్పీఎస్, బుడిగా జంగం, దివ్యాంగులు కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అధికారంలోకి రాక ముందు సామాజిక చేయూత కింద పెన్షన్ దారులైన రాష్ట్రంలోని 45 లక్షల మంది వికలాంగులు బీడీ చేనేత గీతా కార్మికులకు పెన్షన్లను పెంచాలని పేర్కొన్నారు. అలాగే దాదాపుగా 12 లక్షల మందికి నూతనంగా పెన్షన్లు మంజూరు చేయాల్సి ఉండగా మంజూరి చేయడం లేదు అని విమర్శించారు. ముఖ్యంగా వికలాంగులకు 6వేలు రూపాయలు నడవలేని స్థితిలో ఉన్న వికలాంగులకు 15 వేల రూపాయలను ఇవ్వాలని చెప్పారు. బీడీ, నేత గీతా కార్మికులకు 4వేలు రూపాయలు పెంచి ఇవ్వాలని ప్రధానంగా డిమాండ్ చేశారు.గత రెండు నెలలుగా రాష్ట్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం జరుగుతున్న సందర్భాన్ని గుర్తుచేస్తూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెన్షన్లు పెంచుతామని ఇచ్చినటువంటి హామీని అమలు చేయాలి, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు నడుస్తున్న రాష్ట్రంలోని 45 లక్షల మంది పెన్షన్ దారులను నూతన పెన్షన్ ఇయ్యాల్సిన ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ముఖ్యంగా 12 లక్షల మంది అర్హులను మోసం చేయడానికి పూనుకున్నది అని



తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్లు మంజూరు చేయని పెన్షన్లు పెంచి ఇవ్వని ఎడల పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటాన్ని ఇంకా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ బాద్యులు రేగుంట సాగర్,57 ఉపకులాల రాష్ట్ర ఉపాధ్యక్షులు గంధం గంగాధర్,ఎమ్మార్పీఎస్ నాయకులు శనిగరపు రవి, కతేరాపాకు శంకర్, కొనగారి రాజు, చిట్యాల్ లక్ష్మణ్ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సాట్టి సాయన్న, భగవాన్, ముత్యం, నర్సయ్య, సత్యనారాయణ, పుష్పలత తదితరులు ఉన్నారు.

## రెండవ ఏఎన్ఎం అందరిని రెగ్యులర్ చేయాలి.

**ఔట్సోర్సింగ్ ఏఎన్ఎంల పెండింగ్ వేతనాలు విడుదల.**

**నిర్మల్ సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి** నిర్మల్ కేంద్రంలో ఈరోజు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బొమ్మెన.సురేష్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గత డిసెంబర్ 29న ప్రభుత్వం రాత పరీక్ష నిర్వహించడం జరిగింది, ఫలితాలను విడుదల చేయాలి, మరియు ఎన్ సి డి ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలి,సమాన పనికి సమాన వేతనం కల్పించాలి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి. ఉద్యోగ భద్రత హామీ ఇవ్వాలి. ఔట్సోర్సింగ్ ఏఎన్ఎం లకు గత మూడు నెలల పెండింగు వేతనాలు విడుదల చేయాలి, ఔట్సోర్సింగ్ ఏఎన్ఎం పి ఎఫ్

సమస్యను వెంటనే పరిష్కరించాలి,ఏజెన్సీ విధానాన్ని రద్దు చేయాలి,అవుట్సోర్సింగ్ ఏఎన్ఎం ఎంప్లాయ్ ఐడి ఇవ్వాలి.

ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ( సి ఐ టి యు) జిల్లా అధ్యక్షురాలు సుజాత, జిల్లా ప్రధాన కార్యదర్శి సరస్వతి, కోశాధికారి సుజాత, శోభ, రాధ, గౌతమి, తదితరులు పాల్గొన్నారు

## వీధి కుక్కల భయంతో ఇంటిపై కప్పు ఎక్కిన ఎద్దు



**ఆదిలాబాద్ బ్యూరో ,సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లాలో ఓ విచిత్ర సంఘటన చోటుచేసుకుంది, వీ ధి కుక్కల భారీ నుంచి ప్రాణా లు కాపాడుకునేందుకు ఓ ఎ ద్దు ఏకంగా ఓ ఇంటి పైకప్పు పై కి ఎక్కింది. మనుషులు ప్రాణా లు కాపాడుకోవడానికి ఎంతటి సాహసానికి అయినా వెనకా డరు. ఈ విషయంలో మనుష లే కాదు జంతువులు కూడా దీ నికి అతీతం కాదు అని నిరూ పించింది.ఆదిలాబాద్ జిల్లాలో సోమవారం ఉదయం జరిగిన ఈ సంఘటన స్థానికులను ఆ శ్చర్యానికి గురిచేసింది. భోరజ్ మండలం నిరాల గ్రామానికి చెందిన రైతు షేక్ గఫూర్ తన ఎద్దును ఇంటి బయట కట్టేశా డు. అదే సమయంలో కొన్ని వీ ధి కుక్కలు గుంపుగా వచ్చి ఆ ఎద్దుపై దాడికి ప్రయత్నించా యి. దీంతో భయపడిన ఎద్దు, ప్రాణ భయంతో కట్టు తాళ్లను తెంచుకుని పరుగులు పెట్టింది. అలా పరుగెడుతూ పక్కనే ఉ న్న రాళ్ల కుప్ప పైకి ఎక్కి, అక్క డి నుంచి నేరుగా ఓ ఇంటి పై కప్పు మీదకు చేరి తన ప్రాణా లు కాపాడుకుంది. ఇంటి పై ఎ ద్దును చూసిన గ్రామస్థులు ఒ క్కసారిగా నివ్వెరపోయారు. తాళ్ళ సహాయంతో చాలా సే పు శ్రమించి ఎద్దును కిందకు దించారు. పై కప్పు మీదకు ఎ క్కడంతో ఇంటికి స్వల్ప నష్టం వాటిల్లింది. ఈ ఘట నను చూ సిన స్థానికులు తమ ఫోన్ లో లో వీడియోలు ఫోటోలు తీ యగా ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్ అవుతు న్నాయి.

## ఇందిరమ్మ ఇల్లు రోడ్లు కరెంటు పోల్స్ వివిధ అభివృద్ధి నిర్మాణానికి నిధులు మంజూరు అయిన అటవీశాఖ అధికారులు అడ్డుకుంటున్నారు




**సారంగాపూర్, సెప్టెంబర్ 15, (ప్రజాజోతి )** పొట్య గ్రామ మాజీ ఎంపీటీసీ నారాయణ ఆధ్వర్యంలో తహసీల్దార్ సంధ్యారాణి కి వినతి పత్రం సమర్పించారు. ఇందిరమ్మ ఇండ్లు %=ఖీణ% పట్ట భూములకు సంబంధించినటువంటి పనులకు లెవెలింగ్ కరెంటు పోల్స్ బోర్లు గుండు బెటు మొరం ఇసుక పొలం బాటలో మంజూరు అయిన మొరం రోడ్లకు అటవీ శాఖ అధికారులు అనుమతి ఇవ్వడం లేదని మొన్న కురిసిన భారీ వర్షానికి రోడ్లు కొట్టుకుపోయాయని వివిధ తండా గ్రామాల వాసులు గోడును వెల్లుబోసుకున్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో లింగాపూర్ తండా, పెండల్ దారి, ఇప్ప చల్మా,లక్ష్మీపూర్,అంతులువాయి, ఆదివాసిగూడ,దుప్య తండా,సిరిపెల్లి,బంద్రవి తండా, పొట్యా,రాంసింగ్ తండా, కుప్టి తండా, సారంగాపూర్ మండలంలోని అన్ని గ్రామాలకు %=ాఖీ=% నుండి అనుమతి ఇవ్వాలని కోరారు.

## వలస వచ్చిన వారికి సర్టిఫికెట్లు మంజూరు చేయొద్దు



**లోకేశ్వరం సేప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** మహారాష్ట్ర నుండి వలస వచ్చిన వారికీ ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వకూడదని మండల అధ్యక్షుల సంతకం రిజిస్ట్రేషన్ స్టాంప్ లేనిది సర్టిఫికెట్ ఇవ్వొద్దని అధ్యక్షులు రాజేశ్వర్ అన్నారు ముందుగా నూతనముగా వచ్చిన తహసీల్దార్ భోజన్న ను మర్యాదపూర్వకముగా శాలువతో సన్మానం చేశారు వలస వచ్చిన వారికీ సర్టిఫికెట్ ఇవ్వడం వలన అసలైన వారికీ నష్టం జరుగుతుంది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో జగదీష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

అనర్హులని తేలితే ఇల్ల పట్టాలు రద్దు చేస్తాం ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి )** ప్రజా ప్రభుత్వం పేదింటి వారికి సొంత ఇంటి కలను సహకారం చేసే దిశలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సోమవారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు అర్హులు ఇంద్రమ్మ నిర్మాణాల్లో జాప్యం చేసిన అన్ని ఉండి నిరుపేద ఇండ్లను మంజూరు చేయించుకుంటే వాటిని రద్దు చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు నిర్మాణాలు జరిపితే దశలవాదిగా డబ్బులు మంజూరు చేస్తారని తెలిపారు సకాలంలో ఇల్లు పూర్తి చేసుకొని నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని గృహప్రవేశాలకు తాము ఆహ్వానిస్తే తప్పకుండా వస్తామని ఎమ్మెల్యే అన్నారు అనంతరం

పట్టణంలో శాంతినగర్ తో పాటు పలు ఇండ్లకు భూమి పూజలు చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుజాత ఎంపీడీవో రత్నాకర్ రావు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ గృహ నిర్మాణ శాఖ అధికారి రాజేశ్వర్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మండల పార్టీ మండల అధ్యక్షులు దొరికిన దయాకర్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజుర సత్యం కడార్ల గంగా నరసయ్యమదిరే సత్యనారాయణ శేషాద్రి షౌకత్ పాషా ఇందిరమ్మ లబ్ధిదారులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఫీజులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

**–నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులు**




**బోథ్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని వాగ్దేవి జూనియర్, డిగ్రీ కళాశాల కు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, యాజమాన్య సభ్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లు సకాలంలో చెల్లించకపోవడంతో విద్యార్థులు తమ చదువులు కొనసాగించలేకపోతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలకు ఫీజులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడడంతో, ఉన్నత విద్య మధ్యలోనే ఆగిపోతుందేమోనని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని విద్యార్థులు కోరారు. ఈ నిరసన ద్వారా తమ సమస్యను ప్రభుత్వానికి తెలియజేసి, తమ చదువులకు ఆటంకం కలగకుండా చూడాలని కోరారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఈ. రాజశేఖర్, ప్రిన్సిపాల్ ఆర్ .శ్రీనివాస్, యాజమాన్య సభ్యులు కె. పోశెట్టి, ప్రవీణ్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్ పెంచాలి



**ఖానాపూర్ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి )** జాతీయ ఎంఆర్పిఎస్ వికలాంగుల సంక్షేమం కోసం తలపెట్టిన ఎంపీడీవో ఎమ్మార్వో కార్యాలయంలో వికలాంగుల పెన్షన్లు పెంచాలంటూ వినతి పత్రాలు అందజేసే కార్యక్రమం సోమవారం పిలుపునిచ్చింది ఈ మేరకు ఖానాపూర్ మండల వికలాంగుల సంఘం అధ్యక్షులు ఎండి రహీమ్ ఆధ్వర్యంలో 4వేల పెన్షన్ 6వెల చేయాలంటూ 2వెల పెన్షన్ 4వేలు చేయాలని డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు ప్రత్యేక హోదా విధించాలని అన్నారు ఎంఆర్పిఎస్ పిలుపు వాయిదాలతో వెనుతిరిగి వెళ్లారు ఈ సందర్భంగా ప్రజా జ్యోతి తొ మాట్లాడుతూ న్యాయమైన వికలాంగుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలోవకీల్ చందపాషా జావీద్ మజీద్ ఎస్ డి రఫీ సిద్దిక్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత



**బోథ్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్ష కారణంగా పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ ముందర మోసిన్ ఇంట్లో వరద నీరు చేరి ఇంట్లోని నిత్యవసర సరుకులు అన్ని తడిసి బురదమయంగా మారి పనికి రాకుండా పోయాయి. దీంతో ఈ విషయాన్ని మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త మీర్ ఇర్షద్ అలీ తెలుసుకొని బాధిత కుటుంబానికి తన వంతుగా నిత్యవసర సరుకుల కొరకు ఆర్థిక సహాయాన్ని అందించి తన ఉదారతను చాటుకున్నారు. కాలనీవాసులు ఆయన సేవను కొనియాడారు.

# పసరు వైద్యం వద్దు.. పట్టా వైద్యమే ముద్దు

-మొదటిపేజీ తరువాయి

ఒక లక్ష 50 వేల రూపాయలను చేసిన పూజలలో పూజా సామాగ్రి పేరుతో వసూలు చేసి మోసం చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు నాటు వైద్యాన్ని చేసే బాబాలను, మంత్రగాళ్లను నమ్మకుండా ప్రభుత్వం ద్వారా డిగ్రీ పొందినటువంటి వైద్యులను సంప్రదించాలని సూచించారు. నాటు వైద్యం ద్వారా వారి ఇబ్బందులు వ్యాధులు నయం కాకపోగా పెరిగే అవకాశాలు ఉన్నాయని సూచించారు. నాటు వైద్యం పేరుతో ప్రజలను మోసం చేసే వారిని జిల్లా పోలీసు యంత్రాంగం కఠిన చర్యలతో చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఈ ఘటనలో మహిళను ఆసుపత్రి నందు చూపించగా దాదాపు 24 లక్షల రూపాయలను ఖర్చు అవుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు అని అన్నారు.


## ప్రజల సమస్యలు పరిష్కారం కోసమే ప్రజావాణి

-మొదటిపేజీ తరువాయి

జరుగుతుందని, ఈ ప్రజావాణి లో వచ్చే దరఖాస్తుల పై ఏమా త్రం నిర్లక్ష్యం వహించ కుండా సత్వరమే పరిష్కరించాలని ఆ దిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. ప్రతీ సోమ వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరే ట్ సమావేశ మందిరంలో అర్జీ దారుల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్వీక రించా రు. ఈ సందర్భంగా 105 దర ఖాస్తులను ఆయా శాఖల కు సంబంధించిన వివిధ సమస్య ల పై దరఖాస్తుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి సం బంధిత అధికారులకు తక్షణ మే పరిష్కరించాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో అద నపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రై నీ కలెక్టర్ సలోని, జిల్లా అధికా రులు, తదితరులు పాల్గొన్నా రు.

## కుక్కల స్వైర విహారం





**బోథ్, సెప్టెంబర్ 15 (ప్రజా జ్యోతి)** సోనాల మండలంలోని చింతల బోరి గ్రామములో కుక్కల స్వైర విహారం తో గ్రామంలోని ప్రజలు, విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. శనివారం రోజు గ్రామములోని పశువులను శు నకాలు కరవడంతో ఇప్పటికే మూడు ఆవులు,ఒక లేగ దూడ,ఒక గేదె చనిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. రాబీస్ సోకి రెండు ఆవులు చనిపోవడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

ఇకనైనా అధికారులు స్పందించి కుక్కల బెడద లేకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణ ఆదివాసి సావనీర్ ఆవిష్కరణ



**నిర్మల్ సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి** నిర్మల్ కేంద్రంలో ఈరోజు కలెక్టరేట్‌లో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టిఏజిఎస్) ముద్రించిన ప్రత్యేక సంచిక (సావనీర్)ను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ ఫైజన్ అహ్మద్ జిల్లా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. గత నెల 9న జరుపుకునే ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక సంచికను సిద్ధం చేసినట్లు జిల్లా నాయకులు తెలిపారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీ ఫైజన్ అహ్మద్ మాట్లాడుతూ "సావనీర్ చాలా బాగా రూపొందించబడింది. కవర్‌పేజీలో గుస్సాడి సాంప్రదాయం ప్రతిబింబించడం ఎంతో ఆకర్షణీయంగా ఉంది. సంఘం తరపున చేసిన కృషి ప్రశంసనీయం" అని అభిప్రాయపడ్డారు. అదే సమయంలో ఈ సంవత్సరం ఆదివాసి దినోత్సవం కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొనలేకపోయానని అన్నారు. జిల్లా కార్యదర్శి తొడసం శంబు మాట్లాడుతూ "మా సంఘం ఆధ్వర్యంలో పోరాటాలతో పాటు ఆదివాసీలను చైతన్యం చేసే దిశగా ప్రతి సంవత్సరం సావనీర్‌ను ముద్రిస్తున్నాం. ఇందులో ఆదివాసి చట్టాలు, హక్కులు, ప్రభుత్వ విధానాలపై వ్యాసాలు ఉంటాయి. ఈ సంచికను ఆదివాసీలు, శ్రేయోభిలాషులు ఆదరించాలని కోరుకుంటున్నాం. ఈ సంచిక విజయవంతంగా వెలువడే దుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు. ముఖ్యంగా జిల్లా అదనపు కలెక్టర్ ఆవిష్కరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కుడిమెత విజయ్, జిల్లా నాయకులు సిడం మాణిక్ రావు, కొమురం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సారంగాపూర్ గ్రామంలో విద్యుత్ అంతరాయం

**సారంగాపూర్, సెప్టెంబర్ 15,(ప్రజాజోతి)** సారంగాపూర్ గ్రామ విద్యుత్ వినియోగదారులకు గ్రామస్తులకు నేడు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు సారంగాపూర్ గ్రామంలో లైన్ ఏ బి స్విచ్ 11 కెవి లైన్ కింద అడ్డుగా ఉన్న చెట్లని తొలగించడం వలన గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని స్థానిక గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, గమనించి సహకరించగలరని విద్యుత్ శాఖ అధికారి ఏఈ సాయికిరణ్ తెలిపారు.

## మస్కాపూర్ హెచ్.ఎం.కు డి.ఇ.ఓ ద్వారా సన్మానం



**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 15 ( ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా నుండి ఇటీవల రాష్ట్రస్థాయి అవార్డు పొందిన మస్కాపూర్ ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు ను సోమవారం రాత్రి నిర్మల్ జిల్లా విద్యాశాఖాధికారి దర్శనం భోజన్న శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య,షేక్ ఇమ్రాన్,రాపర్తి కిషన్ ప్రసాద్ లు పాల్గొన్నారు

# తెలంగాణలో రియంబర్స్మెంట్ ఇవ్వకుండా లక్షలాది మంది పే ద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిస్తే చూస్తూ ఊరు కోం

ఎం ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తిక్ మాదిగ

మంత్రుల,ఎమ్మెల్యేల పిల్లలు విదేశాల్లో చదువుకుంటారు

మీకు ఓట్లు వేసి గెలిపించిన వి ద్యార్థులు, వారి తల్లిదండ్రులు మాత్రం స్కాలర్షిప్ ల కోసం వీ ధిలో పోరాటాలు చేయాలా...?




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** తెలంగాణలో ఫీజు రియంబ ర్స్ మెంట్ ఇవ్వకుండా లక్షలా దిమంది పేద, బడుగు, బలహీ న వర్గాల విద్యార్థుల భవిష్య త్తు ప్రశ్నార్థకంగా మారిస్తే చూ స్తూ ఊరుకునే ప్రసక్తే లేదని ఎ మ్మెస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అ ధ్యక్షులు సంధే కార్తీక్ మాదిగ హెచ్చరించారు. మంత్రులు ఎ మ్మెల్యేల పిల్లలు విదేశాల్లో చ దువుకుంటే మీకు ఓట్లు వేసి గె లిపించిన విద్యార్థులు, వారి త ల్లిదండ్రులు మాత్రం స్కాలర్షిప్ ల కోసం వీధిలో పోరాటాలు చే యాలా అని ప్రశ్నించారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పా టు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణలో నెలకొ న్న ప్రైవేటు కళాశాలల మధ్య, ప్రభుత్వం మధ్య నెలకొన్న రి యంబర్స్మెంట్ వివాదం పేద విద్యార్థులకు వారి భవి ష్యత్తు కు శాపంగా మారిందిదీని, పరి ష్కరించవలసిన బాధ్యత, రి యంబర్స్ మెంట్ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీదనే ఉం దని సందే కార్తీక్ హెచ్చరించా రు.గత నాలుగు సంవత్స రా లు గా పెండింగ్ లో ఉన్న రి యం బర్స్మెంట్ ఫీజులను తక్ష ణమే చెల్లించాలని,విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయం గా ఈ అంశంపై మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ లో జరిగిన ప్రైవే ట్ కళాశాలలకు, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్కకి జరిగిన చర్చల్లోరూ8000 కోట్ల కు గాను కేవలం 1200 కోట్లు ఇస్తామని తెలపడం వల్ల చర్చ లు సఫలం కాక పోవడం వల్ల నేటి నుంచి 1000 కి పైగా కళా శాలలు మూసి వేస్తున్నట్లు ని ర్ణయం తీసుకోవడం చాలా బా ధాకరమని, కేవలం కళాశాల లు మూసి వేయడం అంటే జీ తం మూసివేయడం కాదని, వారి భవిష్యత్తుకు గేట్లు మూసి వేసినట్లు గానే అవుతుందని, ప్రైవేట్ కళాశాల యాజమా న్యాలు సైతం కళాశాల లే మూ త పెడితే విద్యార్థుల పరీక్షలు రాస్తే ఎంత రాకపోవడం ఇంత అని మాట్లాడటం చాలా బాధా కరమని వారి ఆవేదన కూడా అర్థం చేసుకుని తక్షణమే రి యంబర్స్మెంట్ విడుదల చే యాలని ఎంతసేపు గత ప్రభు త్వం నిర్లక్ష్యమని సాకులు చె ప్పి తప్పించు కోకుండా గత ప్ర భుత్వ నిర్లక్ష్యం ఉంది కాబట్టే విద్యను గాలికి వదిలేసింది కా బట్టే మిమ్మల్ని గెలిపించింది వి ద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఓటు వేస్తేనే మీరు అధికారం లోకి వచ్చారనే విషయం గుర్తు చేసుకోవాలని సూచిం చారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో అందాల పోటీలకు,మూసినది ప్రక్షాళనకు, హంగులకు, ఆర్భా టాలకు, ప్రచారాలకు పెట్టిన ఖ ర్చులు, పేద విద్యార్థులు, చ దువుకున్న కళాశాలలకు ఎం దుకు ఇవ్వడంలేదని, దీనికి బ హిరంగంగా సమాధానం చెప్ప వలసిన బాధ్యత ప్రభుత్వం మీ దే ఉందని అన్నారు. వచ్చే నెల నుంచి జరిగే జాతీయ స్థాయి ఎంట్రన్స్ పరీక్షల పై కూడా దీని ప్రభావం పడబోతుందని, ఒక సెమిస్టర్ నష్టపోవడం అంటే అకాడమిక్ ఇయర్ క్యాలెండ ర్ మొత్తం కూడా డిస్టర్బ్ గా మారుతుందని అన్నారు. ఎం తో కష్టపడి ప్రభుత్వ యూనివ ర్సిటీలో సీటు తెచ్చుకున్న వి ద్యార్థులు కూడా వారి కోర్సు పూర్తి అయిన తర్వాత సర్టి ఫి కెట్లు ఇవ్వడం లేదని, మీరు ఫీ జు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామ ని అనడం చాలా దౌర్భాగ్యమ ని కార్తీక్ మాదిగ మండిపడ్డారు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద విద్యార్థులు చదు వుకున్న కళాశాలలకే ఫీజు రీ ఎంబర్స్మెంట్ విషయం శాపం గా మారుద్దని,ఈ విషయంపై త్వరగా నిర్ణయం తీసుకోపోతే మందకృష్ణ మాదిగరి నాయక త్వంలో లక్షలాదిమంది విద్యా ర్థులను, వారి తల్లిదండ్రులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్య మించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకు లు కొమ్ము కిరణ్, రాకేష్, హే మంత్, అంజన్ కుమార్ వంశీ కృష్ణ, వేణు తదితరులు పాల్గొ న్నారు.

# అర్జీదారుల నుండి వచ్చిన దర ఖాస్తులు పరిష్కరించాలి

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బూగు ప్తా




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** ప్రజావాణి కార్యక్రమంలో అర్జీ దారుల నుండి వచ్చిన దరఖా స్తులను త్వరితగతిన పరిష్క రించాలని సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. సో మవారం ప్రాజెక్టు అధికారి చాం బర్ లో ప్రజావాణి కార్యక్రమం లో భాగంగా వివిధ సమస్యల పై ప్రజలు నుండి వచ్చిన అర్జీ లను స్వీకరించారు. ఆదిలాబా ద్ మండలం మావలా గ్రామాని కి చెందిన గోదావరి తనకు ఇం దిరమ్మ ఇల్లు ఇప్పించాలని కో రుతూ అర్జీ సమర్పించారు. జై నూర్ మండలం భూసి మెట గ్రామానికి గ్రామస్తులు చెందిన తమ గ్రామానికి సి సి రోడ్లు,ఇం దిరమ్మ ఇళ్లు మంజూరు చే యాలని కోరుతూ అర్జీ సమ ర్పించారు. సోనాల మండలం మహదుగూడ గ్రామానికి చెం దిన రాము తనకు సోలార్ ఇ పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఉట్నూర్ మండ లం చప్రాల గ్రామానికి చెందిన తమ గ్రామానికి అంగన్వాడీ సెంటర్ మంజూరు కోరుతూ అ ర్జీ సమర్పించారు. వివిధ ప్రాం తాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రై తు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసా య, రెవెన్యూ శాఖలకు సంబం ధించిన సమస్యలు పరిష్కరిం చాలని దరఖాస్తులు అందజేశా రు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అ ధికారి ఖుష్బూ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖా స్తులను సంబంధిత అధి కారు ల సంబంధిత శాఖల సమన్వ యంతో పరిష్కరించే దిశగా చ ర్యలు తీసుకుంటామని తెలి పారు. ఈ కార్యక్రమం లో సం బంధిత అధికారులు తదితరు లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు


ఇంటింటా కృష్ణ పాదాలు ప్రత్యేక పూజలు చేస్తూ మగ పిల్లలను

కృష్ణ వేషాధారణలోఅదా పిల్లలను గొల్ల భామల అలంకరణ



**ఖానాపూర్ సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి )** ప్రతి ఏట జరిగే హైందవ సాంప్రదాయ పండుగలో అత్యంత శ్రేష్టమైన ముఖ్యమైన వేడుక శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రత్యేక పూజలు ఈ సంవత్సరం కూడా వైష్ణవ శ్రీకృష్ణ జన్మాష్టమి గోకులష్టమి సందర్భంగా నిర్మల్ జిల్లాలో అత్యంత వైభవంగా ప్రతి ఇంట శ్రీకృష్ణుని పాదాలతో పాటు ఆయా కుటుంబాల్లోని పిల్లలను శ్రీకృష్ణ గొల్ల బామల వేషాదరణలు వేసి ఆనందాన్ని పంచుకున్నారు శ్రీకృష్ణుడు సాయం సంధ్య పశువులు ఉదయం మందలుగా వెళ్లి అటవీ ప్రాంతాల్లో ఆహార ప్రకృతి వాతావరణంలో తిరిగి సాయంత్రం తిరుగుబాట సమయంలో శ్రీకృష్ణుడు రోహిణి నక్షత్రం అష్టమి తిథి రోజు జన్మించినందున రకరకాల పిండివంటలతో ఈ సీజన్లో వచ్చే పొట్లకాయ పచ్చడితో పులిహోర దద్దోజనాలతో నైవేద్యాలు చిన్ని కృష్ణునికి అర్పించి సాయంత్రం ప్రత్యేక పూజలు ముగించి ఆయా వైష్ణవ కుటుంబాల్లో చిన్ని కృష్ణుడు పుట్టినట్లు ఆయన బొడ్డు కోసినట్లు దోసకాయలు కోసి వారి పూజకు వెలిగించిన దీపానికి కత్తెరను కాల్చి కనులకు కాటక ధరిస్తారు సింహ మా సే సితే పక్షే రోహిన్యం అష్టమి తితవ్ యదు వంశకులోత్ భూతం కృష్ణం వందే జగద్గురు శ్లోకాన్ని పఠించి ఉపవాసంగా సాయంకాలమే ఒంటిపూట భోజనం చేసి కృష్ణుని తలుచుకుం టారు ఈ సందర్భంగా వైష్ణవ ఆలయాల్లోనూ గోకులష్టమి కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకుంటూ మర్నాడు ఆలయాల ముందర భక్తి శ్రద్ధలతో ఒక పొడవైన కర్రకు ఉట్టి కట్టి అందులో పాలు పెరుగు కట్టి దానికి ఆముదం జారుదు నూనెను పూసి కన్నుల కింపుగా వేడుకల్ని జరుపుకుంటారు హైందవ సాంప్రదాయ దేవతల్లో రామ,కృష్ణ అవతారాలకు కలియుగములో అత్యంత ప్రతిష్ట ప్రాధాన్యత కలిగిన పండగే శ్రీకృష్ణ జన్మాష్టమి చిన్ని కృష్ణుడుగా జన్మించి జగద్గురువుగా ఎదిగిన శ్రీకృష్ణ భగవానుని భక్తిశ్రద్ధలతో తలచుకొని ప్రతి ఏటా ఇలాగే ప్రతి ఇంట్లో సిరిసంపదలు పిల్లాపాపల ఆరోగ్యాలతో గ్రామాల్లో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని కోరుకుంటారు

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**నిర్మల్ సెప్టెంబర్ 15, ప్రజాజ్యోతి** నిర్మల్ జిల్లా, సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామంలో ఉన్న శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ఈరోజు శ్రీవైష్ణవ సాంప్రదాయంలో శ్రీకృష్ణ జనన కార్యక్రమాన్ని జామ్ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రామాలయ ప్రధాన అర్చకులు తిరునగరి రామకృష్ణ స్వామి కార్తీక్ స్వామి వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు తిరునగిరి రామకృష్ణ మాట్లాడుతూ మేము మొదటగా స్వామి వారి ఆలయంలో గణపతి, గౌరీ దేవి ఆరాధన, పుణ్యాహవచనం, విశ్వక్సేన ఆరాధనా, శ్రీ సీతా, లక్ష్మణ, హనుమత్ సమేత రామచంద్ర స్వామి వారికి గోక్షీర అభిషేకము, శ్రీ కృష్ణ జనన ప్రత్యేక పూజ, శ్రీ కృష్ణునునికి ఉయ్యాల సేవా, ఉట్టి కొట్టడం లాంటి కార్యక్రమాలు చేసినాము అని తెలిపారు.

# జర్నలిస్టులపై అక్రమ కేసులు సహించం

**సాంబశివరావు పై పెట్టిన కేసు లు ఎత్తివేయాలి**

**ఆదిలాబాద్ లో నల్ల బ్యాడ్జీలు ధరించి టీయుడబ్ల్యుజె నిరసన**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** యూరియా కొరతపై రైతుల సమస్యలను కవరేజ్ చేస్తున్న ఖమ్మం ఉమ్మడి జిల్లా బ్యూరో ఇన్చార్జి సాంబశివరావు పై పో లీసులు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలనిటియుడబ్ల్యుజె ఆదిలాబాద్ జిల్లా శాఖ డిమాం డ్ చేసింది. సోమవారం ఆది లాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ వద్ద జర్నలిస్టులు నల్లబ్యా డ్జీలు ధరించి ఆందోళన చేప ట్టారు. టీయూడబ్ల్యూజే యూ నియన్ రాష్ట్ర అధ్యక్షులు అ ల్లం నారాయణ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్ర మంలో భాగంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశా రు. ఖమ్మం జిల్లాలో రైతులు ఎ దుర్కొంటున్న యూరియా కొర త కు సంబంధించి కొని జర్ల మండల కేంద్రంలో వార్త కవరే జ్ చేస్తున్న టీ న్యూస్ ఉమ్మడి ఖమ్మం జిల్లాల బ్యూరో సాంబ శివరావు, వీడియో జర్నలిస్టు, టెక్నీషియన్ పై ఖమ్మం జిల్లా పోలీసులు అక్రమ కేసులు న మోదు చేయడానికి ఆదిలాబా ద్ జిల్లా జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యం లో నాలుగో స్తంభంగా మీడి యా స్వేచ్ఛకు భంగం కలిగిం చేలా ప్రభుత్వ తీరు కొనసాగు తున్నదని జర్నలిస్టులు ఆరో పించారు. ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా అందిం చకపోవడంతో రైతులు పడు తున్న ఇబ్బందులను నేరుగా




రైతులను అడిగి తెలుసుకుం టున్న విలేకరిపై అతిగా ప్రవ ర్తించడం అత్యంత హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఇప్పటి కైనా పోలీసులు సాంబశివరా వు పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, లేకపోతే దశల వారీగా ఆందోళన చేపడతా మని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బేత రమేష్, ప్రధా న కార్యదర్శి రాజు, ఆదిలాబా ద్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్ల బ్ అధ్యక్షులు ఏ శ్రీనివాస్, ప్ర ధాన కార్యదర్శి దత్తాద్రి జర్నలి స్టులు , ప్రేమ్సాగర్, రఘు, మ హేందర్ రెడ్డి,సుభాష్, రమేష్, సంతోష్, భూమేష్, కిరణ్, పవ న్, శ్రీనివాస్, పిట్ల రాము, పా ల్గొన్నారు. అనంతరం జర్నలి స్టులు కలిసి ఆర్డీవో స్రవంతికి వినతిపత్రం అందజేశారు.

# మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

**జీవో నెంబర్ 51 ని సవరించా లి**

**గ్రామపంచాయి కార్మికులకు క నీస వేతనం 26 వేలకు పెంచా లి**

**పాలడుగు సుధాకర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** తెలంగాణ గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ యూనియన్ (సీ ఐటీయూ ) ఆదిలాబాద్ జిల్లా 4వ మహాసభలు స్థానిక సీఐ టీయూ కార్యాలయంలో నిర్వ హించారు .మహాసభలకు ము ఖ్యతిథిగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ మల్టీ పర్పస్ విధానంతో రాష్ట్ర ప్రభు త్వం గ్రామ పంచాయితీ కార్మి కులకు ఉరితాడు బిగించింది అన్నారు. జిల్లాలో గ్రామపంచా యతీ కార్మికులు సుమారుగా 800 మంది కార్మికులు పనిచే స్తున్నారని, వారి సమస్యల పై న మహాసభల్లో చర్చించారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి జీవో నంబర్ 51 సవ రించాలి గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెలా 1వ తేది నాడు కార్మి కుల ఖాతాల్లో వేతనాలు వె య్యాలని, పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలి కనీస వే తనం 26 వేల రూపాయలు ఇ వ్వాలి పెన్షన్ ఇన్సూరెన్సు సౌకర్యాలు కల్పించాలన్నారు కార్మికుల ఈ సమస్యలను పరిష్కారి చేసే దిశగా మహాసభల్లో తీర్మానం చేయడం జరిగింది జిల్లాలో కార్మికుల సమస్యల పైన పోరాడేందుకు నూతన జిల్లా కమిటీ ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దర్శనాల మల్లేష్



జిల్లా అధ్యక్ష,కార్యదర్శి ఆర్ ఇంద్రాజ్, బొజ్జ ఆశన్న, జిల్లా కోశాధికారి రవి ఉపాధ్యక్షులుగా ఆత్రం సోనేరావు, కిరణ్, అశోక్, సహాయ కార్యదర్శిలుగా అర్కా వెంకట్రావు, వాగరావ్, తారూరి, గంగన్న జిల్లా కమిటీ సభ్యులుగా సుందర్ అంజయ్య సంతోష్ సాగర్ నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శి బొజ్జ ఆశన్న,అన్నమొల్ల కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు, లింగాల చిన్నన్న అగ్గిమల్ల స్వామి సహాయ కార్యదర్శి ఎస్ నవీన్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు ఆర్. సురేందర్, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దర్శనాల నాగేష్,గ్రామపంచాయతీ నాయకులు. వెంకట్రావు,కిరణ్ సుందర్, సోనేరావు, ప్రభు, దశరథ్,శంకర్,ప్రమోద్, సంతోష్,రవి అశోక్, రమేష్, హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా జరపాలి

**హైదరాబాద్ :** తెలంగాణ విమోచన దినోత్సవ వివరాలు భావితరాలకు తెలియాలని ఆ దిశగా ప్రభుత్వం అధికారికంగా దానిని జరపాలని మాజీ గవర్నర్ సి.ఎచ్ విద్యాసాగర్ రావు డిమాండ్ చేశారు.హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో 17 సెప్టెంబర్ ముమ్మాటికీ విమోచనే పేరుతో రాసిన పుస్తకాన్ని విద్యాసాగర్ రావు విడుదల చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి 1947 లో స్వాతంత్ర్యం వచ్చిందని కానీ తెలంగాణా కు మాత్రం ఏడాది తర్వాత పోలీసు చర్యతో విమోచనం లభించిందన్నారు.దీని వివరాలు కచ్చితంగా మన ముందు తరాలకు తెలియాల్సి న అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విమోచన దినోత్సవ అంశాన్ని పాఠ్యపుస్తకాల్లో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు.కొమురం భీం,షాయబుల్ల ఖాన్,సహా నాటి నేతల వివరాలు చెప్పాలన్నారు.తెలంగాణ లోని భైరన్ పల్లి,పరకాల ఘట్టాలు కూడా పుస్తకాల్లో చేరిస్తే భవిష్యత్ తరాలకు చరిత్ర తెలుస్తుందన్నారు. 1998 లో తాము తొలిసారిగా విమోచన దినోత్సవ స్వర్ణోత్సవాలు జరిపామని విద్యాసాగర్ రావు తెలిపారు.ప్రభుత్వం వెంటనే అధికారికంగా విమోచన

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ చాటిన ఉట్నూర్ వి ద్యార్థులు

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**



**ఆదిలాబాద్ బ్యూరో సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ మండలం పోగులపల్లి గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో జరి గిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీల లో ఉట్నూర్ లోని ఔట్నూర్ ఏక లవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చా టడం అభినందనీయమని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. సోమ వారం రాష్ట్ర స్థాయి క్రీడా పోటీ లలో ఉత్తమ ప్రతిభ కనబరి చిన క్రీడాకారులకు బహుమ తులు అందజేశారు. ఈ సం దర్భంగా ప్రాజెక్టు అధికారి మా ట్లాడుతూ క్రీడారంగా అభివృ ద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సా రిస్తుందని తెలిపారు. రాష్ట్రస్థా యి క్రీడా పోటీలలో ఔట్నూర్ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియ ల్ స్కూల్ విద్యార్థులు 200 మీటర్ల రన్నింగ్ పోటీలో 2 బ హుమతులు, లాంగ్ జంప్, హై జంప్ విభాగంలో 3 బహుమ తులు, బాక్సింగ్ విభాగంలో 4 బహుమతులు, రెజ్లింగ్ విభా గంలో 2 బహుమతులు, రిలే రన్నింగ్ విభాగంలో ప్రథమ బ హుమతి, జూడో విభాగంలో ద్వితీయ బహుమతి, ఫుట్ బా ల్ విభాగంలో ద్వితీయ బహు మతి సాధించారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో క్రీ డారంగంలో రాణించి మరిన్ని పతకాలు సాధించాలని ఆకాం క్షించారు.ఈ కార్యక్రమంలో శిక్షకులు, విద్యార్థులు పాల్గొ న్నారు.

## ఆదిలాబాద్ బస్సులో మంట లు

**తప్పిన పెను ప్రమాదం**



**ఇచ్చోడ,, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ సమీపం లోని గిరిజన గురుకుల పాఠశాల సమీపం లో జాతీయ రహ దారి 44 పై సోమవారం ఆదిలాబాద్ డిపో కు చెందిన ఆర్టీసీ బస్సు లో ఒక్క సారిగా మంటలు చెలరే గాయి. ఆదిలాబాద్ నుంచి నిజామాబాద్ వెళ్తుండగా ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తతతో ప్రయా ణికులందరు సురక్షితంగా బ యట పడ్డారు. ప్రమాదం ను పసిగట్టి ప్రయాణీకులను కింది కి దించడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులో ఒక్కసారి గా పొగలు రావడంతో వెంటనే డ్రైవర్ బస్సును నిలిపి వేసి అటువైపు నుంచి వస్తున్న మినరల్స్ వాటర్ బాటిల్ ల ఆటో ను ఆపి ఆ నీటి తో మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ మంటలు మరింత చెలరే గడం తో వెంటనే డ్రైవర్ అగ్నిమాపక సిబ్బంది కి ఫోన్ ద్వారా సమాచారం అందించా రు. స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపులోకి తె చ్చారు. ఘటనకు గల కారణా లపై మరిన్ని వివరాలు తెలి యాల్సి ఉంది.

## ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలి

**బాధితుల సమస్యల పట్ల బా ధ్య తాయుతంగా వ్యవహరిం చాలి**

**పోలీసు ముఖ్య కార్యాలయం లో ప్రజావాణి**


**ప్రజా వాణి కి జిల్లా నలుమూ ల ల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు**

**40 మంది ఫిర్యాదుల స్వీకరిం చిన జిల్లా ఎస్పీ**

**సమస్యల పరిష్కారాని కై ఫోన్ ద్వారా నేరుగా సంబంధిత అధి కారులకు ఆదేశాలు**

**సుదూర ప్రాంతాల ప్రజలు స మస్యలపై 8712659973 నం బర్ కి వాట్సఅప్ ద్వారా సంప్ర దించే ఏర్పాటు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** జిల్లా పోలీసులు ప్రజల రక్షణ భద్రతకై ఎల్లవేళలా ముందుం టారని ప్రజల సమస్యలను నే రుగా పరిష్కరించడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీసు ము ఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ తెలిపారు.జిల్లా నలుమూలల నుండి ప్రజలు తమ సమస్యలను నేరుగా జి ల్లా ఎస్పీకి తెలియజేసి పరిష్క రించాలని కోరుకున్నారు. ప్రజ ల సమస్యల పట్ల బాధ్యతా యుతంగా వ్యవహరించే జిల్లా ఎస్పీ వెంటనే సంబంధిత పో లీసు అధికారులకు ఫోన్ ద్వా రా ఆదేశాలిచ్చి ప్రతి ఒక్క స మస్యను పరిష్కరించాలని, బాధితులకు న్యాయం చేయా లని సూచించారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం లో దాదాపు 40 ఫిర్యాదుదా రులు జిల్లా ఎస్పీ కి నేరుగా స మస్యలను తెలియజేశారు. స మస్యలను తెలియజేయలేని వారు, సుదూర ప్రాంతాల వా రు నేరుగా వాట్సాప్ ద్వారా 8712659973 నెంబర్ కు సం ప్రదించవచ్చని తెలిపారు. ప్రజ ల సమస్యలైన, ఆసాంఘిక కా ర్యకలాపాల సమాచారమైన నేరుగా జిల్లా ఎస్పీ కి వాట్స్ అ ప్ ద్వారా తెలియజేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమం లో కుటుంబ సమస్యలతో ఇ బ్బందులు పడుతున్నవారు, భూ అక్రమార్కులతో మోస పో యిన వారు, వివిధ పోలీస్ స్టే షన్లో పెండింగ్లో ఉన్న కేసుల ప రిష్కారం లపై జిల్లా ఎస్పీ కి ప్రజలు సమస్యలను వినియో గించుకున్నారు. ఈ కార్యక్రమం లో సీసీ కొండరాజు, ప్రజా ఫి ర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామ న్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బాధితులు పోగొట్టు కున్న, చోరికి గురైన 108 మొ బైల్ ఫోన్లు (దాదాపు 15 లక్షల విలువ) బాధితులకు తిరిగి అందజేత







**మొబైల్ ఫోన్ పోయిందా.. సీ ఈ ఐ ఆర్ లో ఫిర్యాదు చేయా లి**

**జిల్లాలో ఇప్పటివరకు 1000 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అందజేత**

**మొబైల్ ఫోన్ లు తిరిగి రాబ ట్టడం కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు**

**నెల రోజుల వ్యవధిలో 108 మొబైల్ ఫోన్లు తిరిగి సంపాదిం చిన బృందం**

**మొబైల్ దుకాణాలు, మొబైల్ రిపేరింగ్ దుకాణాల లో యజ మానుల అనుమతి లేకుండా మొబైల్ ఫోన్ లు కొనరాదు**

**సంతోషం వ్యక్తం చేసి, జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియ జేసిన బాధితులు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 15, (ప్రజా జ్యోతి)** ప్రస్తుత సమాజంలో మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జర గని సందర్భంలో మన కు అ త్యంత విలువైనది, తక్కువ స మయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్. మొబైల్ ఫోన్ లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబం ధించిన అప్లికేషన్లు ఉంటాయి, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం, దొంగ లించబడటం జరుగుతుంది. తిరిగి వాటిని సంపాదించాలం టే, ఈ సందర్భంలో బాధితు లు వెంటనే %ట్ట్రజూం://షఽష.ఎవఅతీ.స్త్రశీజ.ఱఅ% అనే వెబ్సైట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో సంప్రదిం చాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజే శారు. ఆదిలాబాద్ జిల్లాలో ఇలా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపిఎస్ ప్రత్యేకంగా రికవ రీ బృందాన్ని ఏర్పాటు చేశార ని, ఇలా జిల్లా ఎస్పీ ఆదేశాల తో వీరు గత నెల రోజుల వ్య వధిలో దాదాపు వివిధ రాష్ట్రా ల నుండి జిల్లాల నుండి బాధి తులు పోగొట్టుకున్నటువంటి, దొంగలించబడినటువంటి 108 మొబైల్ ఫోన్ లను తిరిగి రాబ ట్టడం జరిగింది. మొబైల్ ఫోన్ల ను పోగొట్టుకున్న బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుం బీకులు, బీదవారు వారు ఎం తగానో కష్టపడి కొనుక్కున్న మొబైల్ ఫోన్ను తిరిగి వారికి అందజేయాలని సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఈ బృందాన్ని ఏర్పా టు చేశారు ఈ సందర్భంగా సో మవారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశం మందిరం లో ఆదిలాబాద్ జిల్లాలో మొ బైల్ ఫోన్లను పోగొట్టుకున్న, చో రీకి గురైనటువంటి బాధితుల కు 108 మొబైల్ ఫోన్లు (దాదా పు 15 లక్షల విలువ చేసే ) వివిధ ప్రాంతాల నుండి తెప్పిం చి బాధితులకు తిరిగి అంద జేశారు. జిల్లాలో ఇప్పటివరకు 1050 మొబైల్ ఫోన్లను బాధి తులకు తిరిగి అందజేయడం జరిగింది. ఈ ప్రక్రియ నిరంత రం కొనసాగుతుందని ప్రతి నెల రోజుల లో పోగొట్టుకున్న టువంటి మొబైల్ ఫోన్లను తిరి గి రాబట్టి బాధితులకు అంద జేయడం జరుగుతుందని హా మీ ఇచ్చారు. బాధితులు మొ బైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంట నే పోలీస్ స్టేషన్ను సంప్రదించా లని, ఫిర్యాదుకు ఎలాంటి మీ సేవ సెంటర్లలో చలాన్లు కట్టవ లసిన అవసరం లేదని తెలిపా రు. మొబైల్ ఫోన్ దుకాణాల యజమానులు రిపేరింగ్ దు కాణాల యజమానులు మొ బైల్ ఫోను కొనే ముందు మొ బైల్ ఫోన్ యజమాని అనుమ తి సరైన పత్రాలు తీసుకోవాల ని, దొంగ మొబైల్ ఫోన్లు కొన్న ఎడల వారిపై చట్టప్రకారం చ ర్యలు తీసుకోబడతాయని హె చ్చరించారు. ముఖ్యంగా రాబ ట్టిన మొబైల్ ఫోన్లు ఉత్తర భా రతదేశంలో ఉండటం వాటిని ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో తిరిగి రాబట్టడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ అదిలాబా ద్ , ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ పి గోపి కృష్ణ, ఎం ఎ రియాస్, మజీద్, త్రిశూల్, అన్వేష్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## కవితక్క నువ్వు సూపర్

**హైదరాబాద్ :** కొడంగల్ నారాయణపేట్ ఎత్తిపోతల పథకం నిర్వాసిత రైతులు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు. నారాయణపేట్ జిల్లా దామరగిద్ద మండలంలోని కానుకుర్తి గ్రామాన్ని జూలై 31న సందర్శించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతుపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎత్తిపోతల పథకం కోసం భూములు కోల్పోతున్న రైతుల పక్షాన గళమెత్తిన కవితకు రైతులు అక్షరంగా "అక్కా.. మీ వల్లనే మా భూముల పరిహారం రూ.14 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెరిగింది" అంటూ ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సంతకాలతో లేఖలు రాస్తూ కవితకు కృతజ్ఞతలు తెలిపారు. వారి భూములు కోల్పోతున్న నేపథ్యంలో, తగిన నష్టపరిహారం లభించకపోతే తమ జీవితం అడుగడుగునా అస్తవ్యస్తమవుతుందని వారు వివరించారు. ఎమ్మెల్సీ కవిత రైతుల తరఫున ధీటుగా నిలబడుతూ, "ఎకరానికి కనీసం రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలి" అంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాదు, పరిహారం పెంచేవరకు రైతులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.రైతులపై ప్రభుత్వ నియంత్రణ, పోలీసుల నిర్బంధానికి పాల్పడి భూములను బలవంతంగా లాక్కునే ప్రయత్నాలను కవిత తీవ్రంగా ఖండించారు. ఈ అంశాన్ని బయటపెట్టి ప్రజల ముందుకు తీసుకువచ్చారు. కవిత ఒత్తిడి, రైతుల నిరంతర పోరాటం ఫలితంగా చివరికి రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి "ఒక్కో ఎకరాకు రూ.20 లక్షల చొప్పున పరిహారం అందజేస్తామని" అధికారికంగా హామీ ఇచ్చింది. ఈ నిర్ణయంతో ప్రాజెక్టు నిర్వాసిత రైతులు జాగృతి అధ్యక్షురాలు కవితకు ధన్యవాదాలు తెలిపారు. "నిజంగా అక్కా మీరు లేకపోతే ఈ న్యాయం జరిగేది కాదు" అంటూ కృతజ్ఞతలు తెలిపారు.

## హనీ ట్రాప్ చేసి దొరికిపోయారు

**హైదరాబాద్ :** కష్టపడకుండానే కోట్లు సంపాదించాలి..! గడప దాటకుండానే ఇంటికి డబ్బు రావాలని ఆలోచించిన ఓ గ్యాంగ్? యోగా గురువుని ట్రాప్ చేసింది. బ్యాగ్రౌండ్ చెక్ చేసుకునిమరీ రంగంలోకి దిగింది. కానీ సులభ సంపాదన చిక్కులు తెస్తుందని ఆతర్వాతే ఆ గ్యాంగ్‌కు అర్థమైంది. ఈజీ మనీ అంత ఈజీ కాదని బుర్రకెక్కింది. ఫలితంగా జైల్లో ఊచలు లెక్కబెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్లలో ఉన్న యోగా ఆశ్రమమిది. రోజూ వందలాది మంది వచ్చిపోయే ప్రాంగణమిది. రంగారెడ్డి అనే ఓ యోగా గురువు ఈ ఆశ్రమాన్ని ఎన్నో ఏళ్లుగా నడుపుతున్నాడు. ఇక యోగా ఆశ్రమం అనగానే దేశ, విదేశాల నుంచి ఎంతో మంది వస్తుంటారు?! వచ్చినవాళ్లు పెద్ద ఎత్తున నిధులు ఇస్తుంటారు?! ఇదే విషయాన్ని కొన్నాళ్లుగా గమనించిన అమర్ అండ్ గ్యాంగ్. ఎలాగైనా యోగా గురువు దగ్గరున్న డబ్బును ఈజీగా కొట్టేయాలని పక్కా ప్లాన్ వేసింది.అట్లాంటిట్లాంటి ప్లాన్ కాదిది?! గట్టిగా ఇరికించాలి? దండిగా డబ్బు రాబట్టాలంటూ ఇద్దరు మహిళలతో యోగా గురువు రంగారెడ్డిపై హనీ ట్రాప్ వల విసిరింది అమర్ గ్యాంగ్. బాగా ట్రైన్ చేసి అనారోగ్య సమస్యల పేరుతో ఇద్దరు మహిళలను ఆశ్రమంలోకి పంపింది. ఇక ఆశ్రమంలోకి దిగిన కొన్నిరోజులకే ఆ మహిళలు రంగారెడ్డితో క్లోజ్‌గా మూవ్ కావడం మొదలుపెట్టారు. నకిలీ ప్రెస్ కార్డులతో కొన్న స్పై కెమెరాలు వాడి రంగారెడ్డితో సన్నిహితంగా ఉంటూ ఫోటోలు, వీడియోలు తీశారు. ఇక వీడియోలను అమర్ గ్యాంగ్‌కు పంపారు. ఇకప్పుడు రంగంలోకి దిగిన గ్యాంగ్.. గురువును బ్లాక్ మెయిల్ చేయడం మొదలుపెట్టింది . మొదట 50 లక్షల రూపాయలు డిమాండ్ చేశారు? అయితే వాటికి సంబంధించిన చెక్కులను వాళ్లకిచ్చాడు రంగారెడ్డి. ఆ తర్వాత కోట్లకు ప్లాన్ వేశారు కేటుగాళ్లు. రెండు కోట్లు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. ఇక పరిస్థితి గమనించిన గురువు గంగారెడ్డి తానో మాస్టర్ ప్లాన్ వేసి అమర్ గ్యాంగ్‌కు దిమ్మతిరిగే ట్విస్ట్ ఇచ్చాడు.రెండు కోట్లు ఇచ్చేందుకు ఓకే చెప్పాడు రంగారెడ్డి.